అవిఘ్నమస్తు శుభమస్తు



# శ్రీ దత్తాత్రేయ వజ్రకవచం

**(అనాది సంస్కృత మూలము)**

**తెలుగు వివరణ**


**రచన**

**అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు**
**M.Tech.**




## ప్రార్థన

కం॥ శ్రీ దత్త వజ్ర కవచము
సాదరముగ మ్రొక్కి నేడె చదువుడు శుభమౌ
పాదాలు తాకి కొలువుడు
ఆ దత్తుని శరణు బొందుడదె సద్గతియౌ

ఆ॥ శ్రీ గణేశయంచు శ్రీకారమున్ జుట్టి
బొజ్జ దొరకు ముందె మ్రొక్కకుండ
పనులు చేయరాదు, ప్రార్థించమనసార
సిద్ధి కలుగు దాని చేత ప్రజకు

కం॥ శ్రీరామచంద్రమూర్తీ!
రారావే రమ్యచరిత! రఘుకుల తిలకా!
ఓ రాజశేఖరోత్తమ!
నీరాజసమునకు నీకు నీరాజనముల్

తే॥ శ్రీలలన అష్టలక్ష్మిని తలచి కొలుతు
విద్య, ధన, ధాన్య, ధైర్యమ్ము, వెలయు సంతు
ఆదిలక్ష్మిని, గజలక్ష్మి అనుచు మ్రొక్క
విజయలక్ష్మియై బ్రోచును విభుదులార!



ఆ॥ అత్రిమునికి, సాధ్వి అనసూయ మాతకు
కలల పంటవైన ఘనుడ దత్త!
అవని బ్రోవనెంచి అవధూత వైతివి
ఎదుటనున్న నిన్ను ఎరుగ లేము.

కం॥ దత్తాత్రేయ స్వామీ!
ఉత్తమ గురుదేవుడీవె యర్వి జనులకున్
చిత్తము నీపై నిలిపెద
మొత్తము వేదనలు దీర్చి మోదము నిమ్మా

కం॥ పవమానుపుత్ర! కపివర!
అవనీ సుతనాదుకొన్న ఆప్తుడ వయ్యా!
భవబంధములను ద్రుంచుము
ఎవరయ్యా నీకుసాటి? హిత హనుమంతా!

చం॥ సవినయ భక్తి జూపి అతిశ్రద్ధ నిరంతర
చింతనంబుతో
అవిరళదీక్ష సద్గురుని ఆప్తునిగా మననంబు
జేయుచున్



అవధులు లేని నిష్ఠ గొని అత్రితనూజుని
దత్తు గొల్చెదన్
కవచము వజ్ర సదృశము, గాచును
పూనికతో పఠించుడీ

సీ॥ భూమికావలవైపు 'గామి' యున్నప్పుడు
గాఢాంధకారమ్ముగాదె ఇవల!
మనసు గప్పిన యంత మదమచ్ఛరంబులు
జ్ఞానమ్ము కలుగునే మనసునందు!
గురుదేవులెవరైన కరుణింపకున్నచో
అజ్ఞాన తిమిరంబు అంతమౌనె!
అందాక, దయబూని ముందున్ననూ హరిన్
కనుటెట్లు? వినుటెట్లు? కలియు టెట్లు?

తే॥ దారి యొక్కటే వినరయ్య! యెరుగరయ్య!
దత్త గురుదేవు పదముల దరికిరండు
పరమునందుడు పరమాత్మ వరము గనుడు
అవని నరజన్మ రాదేమొ? ఎవరికెరుక?

**(గోసాయి తులసీదాసు స్ఫూర్తి)**

సీ॥ దీప్తించు 'తరణిని' తిమిరంబు 'పగ' జేత
బ్రింగజాలిన నోపు మించి దాని
ఆకాశమును బూని ఆపయోధరములున్
కబళించగానోపు కలిపి బట్టి
గోష్పాదజలమున కుంభసంభవుడైన
ఋషి అగస్త్యుడు మున్గియుండు గాక
ధరణీలలామయున్ తన స్వభావంబైన
క్షమనుగోల్పోవుట జరుగుగాక

తే॥ ఉన్నతంబైన మేరువు నొక్క 'దోమ'
'ఉఫ్' మనంచును ఎగిరిపో 'నూదు' గాక
నీదు పదపంకజంబులన్ నేను విడువ
లేను, ఓదత్త! బుధజన వినుత! దేవ!



శ్లో॥ జటాధరం పాండురంగం శూలహస్తం కృపానిధిం ।
సర్వరోగ హరందేవం దత్తాత్రేయ మహం భజే॥

**తెలుగు అనువాదము:-**

తే॥ ధవళ దేహుని, జడలను దాల్చువాని,
శూలహస్తున్, కృపానిధిన్ నిలిచి గొలుతు
సర్వరోగాలు తృటిలోన సమసిపోవు
దత్తు నాత్రేయు భజియింతు చిత్తమందు

**అంకితము**

**మ॥ అనసూయా సతి ముద్దు బిడ్డడగు ఈ
ఆత్రేయు బూజించెదన్
మనసున్ అర్పణ జేసిమ్రొక్కెదనునా
భాగ్యంబు నేమందు, ఈ
ఘనతన్ కూర్చిన దత్తదేవు గొలుతున్
కారుణ్య సింధున్, అహో!
వినయం బొప్పగ నంకితమ్మునిడెదన్
వేనోళ్ళ కీర్తించెదన్**



## అవతారిక

ఋషులందరూ వ్యాసమహర్షిని సమీపించి వినయ పూర్వకంగా ఈ విధంగా అడిగారు, "ఓ వ్యాస మహర్షీ! కలియుగంలో ధర్మార్థకామ మోక్షముల సిద్ధి ఎట్లు చేకూరుతుంది? దుఃఖవిముక్తి ఎట్లు కలుగుతుంది ఇతరములైన సంకల్పము లెట్లు నెరవేరుతాయి, మాకు దయచేసి ఎరింగింపుము

దానికి వ్యాస భగవానుడిట్లనియెను "ఓఋషులారా! ఒక్కపరి పఠనము చేతనే భోగమోక్షములను రెంటినీ తక్షణమే సిద్ధింపజేయు ఒకస్తోత్రమును తెలిపెదను.

"హిమాలయపర్వత పంక్తిలో గౌరీశిఖరం అను దివ్య శృంగమొకటుంది. అనేక కల్పవృక్షములతో అదే శివపార్వతుల నివాస స్థానం. అక్కడ ఒక సువర్ణ మండపమున్నది. అందు సువర్ణ సింహాసము నధిష్ఠించి, ప్రసన్నమనస్కుడై మందస్మిత ముఖారవిందంగల శంకర భగవానునితో భగవతి పార్వతీ దేవి ఇలా అన్నది "ఓదేవాధిదేవా! మహాదేవా! లోకశుభంకరా! మీ వల్ల నేను అనేక మంత్ర, యంత్ర, తంత్ర రహస్యముల



నెరింగితిని. నాకు ఇప్పుడు భూలోక సందర్శనమొనరించి అచ్చటి విషయములు నెరుగవలెనున్నది. అనుగ్రహించి నాకాభాగ్యము కల్పింపుడు".

ఆమెచేతిని ప్రసన్నుడై స్పృశించి "దేవీ! అలాగే గావించెదను. నీతోపాటు నందీశ్వరునిపై భూలోకమును పర్యటించెదము," అని సతీసమేతుడై ఆమెకు విభిన్న భూలోక దృశ్యావలోకనం చేయ బయలుదేరాడు.

వారు వింద్యాచలప్రాంతంలోని ఒక కీకారణ్యం చేరుకున్నారు. అక్కడ ఒక గండ్ర గొడ్డలి చేతధరించి వేట కోసం తిరుగుతున్న ఒక కిరాతకుని చూశారు. వానిదేహం వజ్రంవలె కఠినంగానున్నది. పొడవైన గోళ్ళతోనూ కోరల తోను ఉన్న ఆపెద్దపులిని చంపడానికి అతను సిద్ధపడ్డాడు. లేశమైనాశ్రమ బడలికలు లేని దేహంతో నిశ్చింతగా నిలబడి ఉన్న అతని చరిత చూచుటకు విచిత్రంగా నున్నది.

అక్కడ ఒకలేడి ఆ పెద్దపులిని వెంబడించి తరిమి కొట్టసాగింది. ఆవింతను జూచిన పార్వతీదేవి "నాథా! ఎంత

ఆశ్చర్యం! గమనించండి'' అన్నది. అది దలాదముని ఆశ్రమ ప్రదేశమవటం జేత శంకరుడు మౌనం వహించాడు. పార్వతి తిరిగి ఇలా ప్రశ్నించింది. "ప్రభూ! మౌనంగా నుంటిరేల? నా సందేహమును తీర్చండి''.

శంకరుడిలా చెప్పసాగాడు ''ఓ పార్వతీ! నాకు తెలిసినంతవరకు, ఈ విచిత్రం యొక్కరహస్యం ఏదీ గొప్ప వింతకాదు. అన్నీమనం చూస్తున్న, వింటున్న విశేషాలే. అయినా నీకు సంక్షిప్తంగా వివరిస్తాను శ్రద్ధగా విను.

నీవు చూస్తున్న ఆ కిరాతకుడు పరమ ధార్మికుడైన భిల్లుడు. అతని పేరు 'దూరశ్రవుడు' అతడు ప్రతిదినము శ్రమించి సమిధలు, దర్భలు, పుష్పములు, కందమూలములు, ఫలములను సేకరించి ఋషుల ఆశ్రమాలకు వెళ్ళి ఇస్తుంటాడు. ప్రతిఫలాపేక్షలేని అతనేదీ ఆశించడు. మునులందరూ అతనిపై మిక్కిలి దయకలిగి యుంటారు.

ఇక్కడ 'దలాదుడు' (ఆకులే ఆహారంగా జీవించు వాడు) అనేయోగీశ్వరుడు ఆశ్రమం నిర్మించు కొని ఉండేవాడు.



ఒకసారి ఆమునీశ్వరుడు శ్రీ దత్తాత్రేయ స్వామి యొక్క 'స్మర్తృగామిత్వాన్ని' (స్మరించగానే ప్రత్యక్షమయే వానిని 'స్మర్తృగామి' అంటారు) పరీక్షిద్దామని తలంచాడు.

దత్తాత్రేయుడు తనకావిధంగా దర్శనమొసగుట చూచిన దలాదన మహాముని యెనలేని ఆనందాశ్చర్యంబులం బొందెను. ఆయన దత్తాత్రేయుని స్వాగతించి, సత్కరించి, ఉన్నతాసనంబుపై కూర్చుండజేసి, పూజించి ఈ విధంగా అన్నాడు. ''ఓ దత్తాత్రేయస్వామీ! నేను తమరి 'స్మర్తృగామిత్వాన్ని' పరీక్షించుతలంపుతో సామాన్యునిగా మిమ్ము స్మరించాను.

నేను స్మరించగానే తక్షణం మీరు ఇక్కడకు వేంచేశారు. ఈ విషయంలో నేను మీ యెడల మహాపరాధం గావించాను. నీవు నా తప్పును క్షమింతువు గాక!'' అని అన్నాడు. అట్టి దలాదనునితో దత్తాత్రేయుడిలా అన్నాడు "ఓ దలాదనా! ఇదినా సహజస్వభావము. సద్భావంతోగాని దుర్భావంతోగాని, భక్తితోటి గాని, భక్తి లేకుండినగాని అనన్యమైన చిత్తముతో



నన్నెవరు స్మరిస్తారో వారి వద్ద తక్షణమే సాక్షాత్కరిస్తాను. వారి అభీష్టాలను తీరుస్తాను. వారిని అనుగ్రహిస్తాము. కనుకనే నీవు నన్నుస్మరించగానే నేను నీఎదుట నిలిచాను. ఇప్పుడు నీవు నీకు కావలసినవరం కోరుకో''.

ఇది ఆలకించిన దలాదనముని ఈవిధంగా అన్నాడు. "ఓదత్తాత్రేయస్వామీ! నీవు నా ఎదుట నిలిచి అడుగుతుంటే కోరదగినదేదో, కోరదగనిదేదో నాకు తోచకున్నది. మీరే మానసికంగా నాస్థితిని గ్రహించి నాకు ఏది మంచిదో నిర్ణయించి, అదిప్రసాదించండి."

సర్వవ్యాపకుడైన విష్ణువు యొక్క అవతారమైన శ్రీదత్తాత్రేయస్వామి స్మరించుట మాత్రమున ద్యోతకమౌ గురుదేవుడు, జ్ఞానప్రదాత ఆయనకి తెలియనిదుండునా!

శ్రీదత్తాత్రేయస్వామి తనభక్తుడై దలాదన మునిని జూచి ఇలా అన్నారు. "నాయొక్క 'వజ్రకవచము' అనునది యొక్కటి కలదు. దానిని నీకొసంగెదను, గ్రహింపుము''. మహద్భాగ్యమన్నాడు దలాదనముని.



శ్రీదత్తాత్రేయుడు తన వజ్ర కవచాన్ని ఆమునికి ఉపదేశించాడు అందులోనే ఋషినీ, చందస్సునూ, న్యాసాన్నీ, ధ్యానాన్నీ, ఫలశ్రుతినీ, ప్రయోజనాన్నీ కూడ ఉపదేశించాడు.

దాని వినియోగం ఈవిధంగా నున్నది.

## కేశవ నామాలు

ఓం కేశవాయ స్వాహా
ఓం నారాయణాయ స్వాహా
ఓం మాధవాయ స్వాహా

(అంటూ మూడు సార్లు చెంచాతో గ్లాసులోని నీళ్ళు కుడి అరచేతిలో పోసుకుని త్రాగాలి. పూజలో కూర్చున్న మిగతావారికి త్రాపాలి. మిగతా నామాలు ఇలా చదవాలి)

ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః

ఓం మధుసూదనాయ నమః, ఓం త్రివిక్రమాయ నమః

ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః

ఓం హృషీకేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః

ఓం దామోదరాయ నమః, ఓం సంకర్షణాయ నమః

ఓం వాసుదేవాయ నమః, ఓం ప్రద్యుమ్నాయ నమః

ఓం అనిరుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః

ఓం అధోక్షజాయ నమః, ఓం నారసింహాయ నమః

ఓం అచ్యుతాయ నమః, ఓం జనార్దనాయ నమః

ఓం ఉపేంద్రాయ నమః, ఓం హరయే నమః

ఓం శ్రీకృష్ణాయ నమః

**బాహ్యాంతర ఆత్మశుద్ధి:**

శ్లో॥ ఓం

అపవిత్రం: పవిత్రోవా సర్వావస్థాంగతోపివా ।

యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరః శుచిః॥

తా॥ నేను పవిత్రుడై యున్ననూ, లేక అపవిత్రుడై యున్ననూ, ఎక్కడ ఉన్ననూ, ఏ స్థితిలో ఉన్ననూ, వెలుపల శరీరానికి గానీ లోపల అంతరాత్మునికి గాని శుద్ధి కలుగుటకు పుండరీకాక్షుడైన ఆశ్రీమన్నారాయణుని ధ్యానించెదను.



# సంకల్పం

**ఓం విఘ్నాధిపతయే నమః**

అనంత విశ్వమున సౌరమండలంలోని భూగోళమనే ఈ వసుంధరలోని ఆసియా ఖండమునగల భారతదేశములోని .........రాష్ట్రమున......... జిల్లాలోని....... మండలం యందలి......... పట్టణ/నగర/గ్రామమున నివసించు...........................గోత్రమున...........................వారి ఇంట జన్మించి శ్రీ............................ అను పేరుగల నేను శ్రీమతి ........................................ అను నా ధర్మపత్నితోనూ, మా సంతానము, వారి కుటుంబములు, బంధుమిత్ర పరివారముతో, క్రీ.శ.......................... సంవత్సర..................... మాసమున...................... దినమున............... గంటల............ నిమిషములకు నా స్వగృహమున, (వసతి గృహమున) శుభఘడియల సుముహూర్తమున, సర్వదేవతల నారాధించి వారి ప్రీతికై శ్రీ దత్తాత్రేయ వజ్ర కవచం పారాయణ చేసెదను గాక. ఈ నా సత్సంకల్పము నాచరించుటకు, దాని మంచి ఫలితమునంది నాకు జగత్తునకు కళ్యాణములు శుభములు జరుగుటకు, భగవంతుడు అనుకూలించు గాక.



ఒక గ్లాసులోని మంచినీటిలో ఒక తులసి ఆకు వేస్తే అదే తీర్థం అవుతుంది.

తరువాత విఘ్నాధిపతి వినాయకుని ఇలా స్మరించాలి.

శ్లో॥ ఓం

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।

ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయేట్॥

# శ్రీ దత్తాత్రేయ స్తోత్రం

జగదుత్పత్తి కర్త్రేచ స్థితి సంహార హేతవే ।
భవపాశ విముక్తాయ దత్తాత్రేయ నమోస్తుతే ॥ 1

జరాజన్మ వినాశాయ దేహశుద్ధి కరాయ చ ।
దిగంబర దయామూర్తే దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 2

కర్పూర కాంతి దేహాయ బ్రహ్మమూర్తి ధరాయ చ ।
వేదశాస్త్ర పరిజ్ఞాయ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 3



హ్రస్వదీర్ఘ కృశస్థూల నామగోత్ర వివర్జిత ।
పంచభూతైక దీప్తాయ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 4

యజ్ఞభోక్తేచ యజ్ఞాయ యజ్ఞరూప ధరాయ చ।
యజ్ఞప్రియాయ సిద్ధాయ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 5

అదౌ బ్రహ్మే హరిర్మధ్యేఽప్యంతే దేవ స్సదాశివః ।
మూర్తిత్రయ స్వరూపాయ దత్తాత్రేయ నమోఽస్తుతే॥ 6

భోగాలయాయ భోగాయ, యోగయోగ్యాయ ధారిణే ।
జితేంద్రియ జితజ్ఞాయ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 7

దిగంబరాయ దివ్యాయ దివ్యరూపధరాయ చ ।
సదోదిత పరబ్రహ్మ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 8

జంబూద్వీపే మహాక్షేత్రే మాతాపుర నివాసినే ।
జయమాన సతాం దేవ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 9

భిక్షాటనం గృహే గ్రామే పాత్రం హేమమయం కరే ।
నానాస్వాద్య మయీ భిక్షా దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 10

బ్రహ్మజ్ఞానమయీ ముద్రా వస్త్రేచాకాశ భూతలే ।
ప్రజ్ఞాన ఘన భోధాయ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 11

అవధూత సదానంద పరబ్రహ్మ స్వరూపిణే ।
విదేహదేహ రూపాయ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 12

సత్యరూప సదాచార సత్యధర్మ పరాయణ ।
సత్యాశ్రయా పరోక్షాయ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 13

శూలహస్త గదాపాణే వనమాలా సుకంధర ।
యజ్ఞ సూత్రధర బ్రహ్మన్ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 14

క్షరాక్షర స్వరూపాయ పరాత్పర తరాయ చ ।
దత్తముక్తి పరస్తోత్ర దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 15



దత్త విద్యాయ లక్ష్మీశ దత్తస్వాత్మ స్వరూపిణే ।
గుణనిర్గుణ రూపాయ దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 16

శత్రునాశకరం స్తోత్రం జ్ఞానవిజ్ఞాన దాయకం ।
సర్వపాపశమం యాతి దత్తాత్రేయ నమోఽస్తుతే ॥ 17

ఇదం స్తోత్రం మహద్దివ్యం దత్త ప్రత్యక్షకారమ్ ।
దత్తాత్రేయ ప్రసాదాచ్చ నారదేన ప్రకీర్తితమ్ ॥ 18

ఇతి శ్రీ నారద పురాణే నారదవిరచితం
దత్తాత్రేయ స్తోత్రం సంపూర్ణమ్ ।



## శ్రీ దత్తాత్రేయ స్తోత్రము

**పై శ్లోకములకు వరుసక్రమములో తాత్పర్యము**

1. వైవాహిక బంధముల నుంచి విముక్తుడయి ఎన్నడూ వానిలో తగులు కొనని వాడవూ, సర్వజగంబుల సృష్టి, స్థితి, లయలకు కారణ భూతుడునూ, మూల కారణమునూ అయిన శ్రీ దత్తాత్రేయ స్వామీ! నీకు నమస్కారము.
2. ముసలితనము, పుట్టుక, మరణముల యొక్క వలయము నుంచి తప్పించు వాడవూ, దేహమునకు 'బాహ్యాభ్యాంతర' శుద్ధి యొనగూర్చి దివ్యదేహప్రదానము జేయు వాడవూ, దిగంబరాకారుడవూ, సాకారుడవు అయిన కరుణా మూర్తివీ అయిన శ్రీ దత్తాత్రేయా! నీకు నమస్కారము.
3. కర్పూర కాంతి వంటి దేహచ్ఛాయ కలిగినవాడవూ, పరబ్రహ్మ స్వరూపుడవూ, వేదశాస్త్రపారంగతుడవూ అయిన శ్రీ దత్తాత్రేయస్వామీ! నీకు నమస్కారము



4. పొట్టివానిగా ఒకసారి, పొడగరిగా ఒకపరి, లావుపాటి వానిగా ఒకసారి, కృశించిన వానిగా ఒకసారి, శరీరాన్ని దాల్చువాడవునూ, నామ గోత్రాదులు విసర్జించిన వాడునూ, పంచభూతములనూ దీప్తింప జేయువాడును అయిన శ్రీ దత్తాత్రేయస్వామీ నీకు నమస్కారము.
5. యజ్ఞ భోక్తయు, యజ్ఞ స్వరూపుడునూ, యజ్ఞ విగ్రహుడునూ మహా సిద్ధుడునూ అయిన శ్రీ దత్తాత్రేయ స్వామీ! నీకు నమస్కారము.
6. ఆదిలో బ్రహ్మదేవుని యొక్కయూ, మధ్యలో శ్రీహరి యొక్కయూ, చిట్టచివర శివుని యొక్కయూ శిరస్సులు కలిగి త్రిమూర్తిత్వము గల శ్రీదత్తాత్రేయా! నీకు నమస్కారము
7. భోగాలయుడవునూ, భోగమే తానైన వాడునూ, యోగ్యులలో యోగ్యుడవునూ, జితేంద్రియులు మాత్రమే తెలుసుకోగలిగిన జితజ్ఞుడవూ అయిన ఓ దత్తాత్రేయా! నీకు నమస్కారము.

8. దిగంబరుడవు, దివ్యుడవూ దివ్యస్వరూపుడవు, ఎల్లప్పుడు బ్రహ్మానుసంధానమున నుండు వాడవు అయిన ఓదత్తాత్రేయ స్వామీ! నీకు నమస్కారము.

9. గొప్ప జంబూద్వీపంబున నున్న మాతా పురుమనియూ కొల్హాపురమనియూ పిలువబడు సుక్షేత్రమున నివాసము గలవాడవు సత్పురుషులచే సదా కీర్తించబడు వాడవు అయిన శ్రీదత్తాత్రేయ స్వామీ! నీకు నమస్కారములు

10. సువర్ణ భిక్షాపాత్రను చేత ధరించి ప్రతిగ్రామమునందు ఇంటింటా భిక్ష గైకొనుచూ పలురకములైన దివ్యాహార ములను స్వీకరించు ఓదత్తాత్రేయ స్వామీ! నీకు నమస్కారము.

11. బ్రహ్మజ్ఞాన పూర్వకమైను జ్ఞాన ముద్రలో నుండువాడవు భూమ్యాకాశములే వలువలు గానున్న వాడవూ, ఘనమైన బ్రహ్మజ్ఞాన బోధకుడవు అయిన ఓ దత్తాత్రేయా! నీకు నమస్కారము.



12. అవధూత రూపంలో ఎల్లప్పుడూ బ్రహ్మానందంలో మునిగియుండు పరబ్రహ్మ స్వరూపుడవూ, శరీర ధారివయ్యునూ శరీరం నుండి విముక్తుడవునూ అయిన జీవన్ముక్తుడ వగు ఓ దత్తాత్రేయా! నీకు నమస్కారము.

13. సత్యస్వరూపుడును, సదాచారము కలవాడును, సత్య ధర్మపరాయణుడునూ, సత్యాశ్రయుడునూ, అపరోక్షజ్ఞానానుభవము కలిగిన వాడునూ అయిన దత్తాత్రేయస్వామికి నా నమస్కారము.

14. శూలపాణియును, గదాధారియునూ, వనమాలచే శోభిల్లు చక్కని కంఠముకలవాడును జంధ్యమును ధరించిన బ్రహ్మణ స్వరూపుడనూ అయిన శ్రీ దత్తాత్రేయస్వామికి నా నమస్కారము.

15. క్షరమూ, అక్షరమూ (నశించేదీ, నశించనదీ) అయిన స్వరూపముగలవాడును, పరమాత్మస్వరూపుడునూ, సర్వవ్యాపియునూ, పరముకంటే పరము అయిన వాడునూ, స్తోత్రము చేయు భక్తులకు సత్వరమే



ముక్తినొసగువాడునూ అయిన శ్రీదత్తాత్రేయ స్వామికి నా నమస్కారము.

16. సకలవిద్యలనూ ప్రసాదించు వాడునూ, లక్ష్మీపతియునూ, భక్తప్రసన్నుడై వారికి ఆత్మ సాక్షాత్కారం కలిగించు వాడునూ, త్రిగుణాత్మకుడునూ, గుణాతీతుడునూ, నిర్గుణ స్వరూపుడునూ అయిన దత్తాత్రేయ స్వామీ! నీకు నమస్కారము.

17. ఈ స్తోత్రము బాహ్యమున నున్న శత్రువుల్నే కాక అంతర్గత శత్రువులైన కామక్రోధాదులను నశింపజేయ గలదు. ఇది ఇటు శాస్త్ర విజ్ఞానాన్నీ, అటు అనుభవ సాధ్యమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్నీ కూడ కలుగ జేస్తుంది. ఈ స్తోత్రమును పఠించుట వలన తక్షణమే పాపములన్నీ అంతరించును. అట్టి స్తోత్రము చేస్తూ ఆరాధ్యదైవమైన దత్తాత్రేయ గురుమూర్తికి నా నమస్కారములను చేయుచున్నాను.



18. ఈ స్తోత్రము మహాదివ్యమైనది. దీనిని శుద్ధాంతః కరణతో పారాయణము చేయుట చేత శ్రీ దత్తాత్రేయ స్వామి యొక్క సాక్షాత్కారం తప్పక కలుగుతుంది. దత్తాత్రేయుని అనుగ్రహం చేతనే శక్తిమంతుడై నారదుడు ఈస్తోత్రాన్ని రచించాడు.

ఈ విధముగా నారదపురాణమందు నారదుడు చెప్పిన శ్రీదత్తాత్రేయస్తోత్రము సమాప్తమయినది.

# శ్రీ దత్తాత్రేయ వజ్రకవచం

అస్య శ్రీ దత్తాత్రేయ వజ్రకవచ స్తోత్ర మంత్రస్య కిరాతరూపీ మహారుద్రఋషిః అనుష్టుప్ ఛందః శ్రీ దత్తాత్రేయో దేవతా, ద్రాం బీజమ్, ఆంశక్తిః క్రౌం కీలకమ్, ఓం ఆత్మనే నమః। ఓం ద్రీం మనసే నమః । ఓం ఆం ద్రీం శ్రీం సౌః । ఓం క్లాం క్లీం క్లూం క్లైం క్లౌం క్లః।

శ్రీ దత్తాత్రేయ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః॥

**కరన్యాసం:**

ఓం ద్రాం అంగుష్ఠాభ్యాం నమః

ఓం ద్రీం తర్జనీభ్యాం నమః

ఓం ద్రూం మధ్యమాభ్యాం నమః

ఓం ద్రైం అనామికాభ్యాం నమః

ఓం ద్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః



**హృదయాదిన్యాసం :**

ఓం ద్రాం హృదయాయ నమః

ఓం ద్రీం శిరసే స్వాహా

ఓం ద్రూం శిఖాయై వషట్

ఓం ద్రైం కవచాయ హుం

ఓం ద్రౌం నేత్రత్రయాయ వౌషట్

ఓం ద్రః అస్త్రాయ ఫట్

"ఓం భూర్భువః స్వరోం" - అని పలికి చేతులు చరుస్తూ భూత ప్రేతాదులు తమ స్థానంలో దూరంగా ఉండేటట్లు - శరీర రక్ష(ణ) కోసం దిగ్బంధం చేయాలి.

**అథ ధ్యానమ్**

జగదంకుర కందాయ సచ్చిదానంద మూర్తయే ।
దత్తాత్రేయాయ యోగీంద్ర చన్ద్రాయ పరమాత్మనే ॥ 1



కదా యోగీ కదాభోగీ కదానగ్నః పిశాచవత్।
దత్తాత్రేయో హరిః సాక్షాద్ భుక్తిముక్తి ప్రదాయకః॥ 2

వారాణసీ పురస్నాయీ కోల్హాపుర జపాదరః ।
మాహురీపుర భిక్షాశీ సహ్యశాయీ దిగంబరః ॥ 3

ఇంద్రనీల సమాకార శ్చంద్రకాంత సమద్యుతిః ।
వైదూర్య సదృశ స్ఫూర్తిశ్చలత్కించిజ్జటాధరః ॥ 4

స్నిగ్ధ ధావల్య యుక్తాక్షోఽత్యంత నీల కనీనికః ।
భ్రూవక్షః శ్మశ్రు నీలాంకః శశాంక సదృశాననః ॥ 5

హాసనిర్జిత నీహారః కంఠనిర్జిత కంబుకః ।
మాంసలాంసో దీర్ఘబాహుః పాణినిర్జిత పల్లవః ॥ 6

విశాలపీన వక్షాశ్చ తామ్రపాణిర్దలోదరః ।
పృథుల శ్రోణి లలితో విశాల జఘనస్థలః ॥ 7



రంభాస్తంభోపమానోరుర్జాను పూర్వైక జంఘకః ।
గూఢగుల్ఫః కూర్మపృష్ఠోలసత్పాదోపరిస్థలః ॥ 8

రక్తారవింద సదృశరమణీయ పదాధరః ।
చర్మాంబరధరో యోగీ స్మర్తృగామీ క్షణేక్షణే ॥ 9

జ్ఞానోపదేశ నిరతో విపద్ధరణ దీక్షితః ।
సిద్ధాసన సమీసీన ఋజుకాయో హసన్ముఖః ॥ 10

వామ హస్తేన వరదో దక్షిణేనా భయంకరః ।
బాలోన్మత్త పిశాచీభిః క్వచిద్యుక్తః పరీక్షితః ॥ 11

త్యాగీ భోగీ మహాయోగీ నిత్యానందో నిరంజనః ।
భుక్తి ప్రదో ముక్తిదాతా జీవన్ముక్తో న సంశయః ॥ 13

ఏవం ధ్యాత్వాఽనన్యచిత్తో మద్వ్రజ కవచం పఠేత్।
మామేవ పశ్యన్సర్వత్ర స మయా సహ సంచరేత్॥ 14

దిగంబరమ్ భస్మసుగంధ లేపనం చక్రం త్రిశూలం డమరుం గదాయుధం।
పద్మాసనం యోగి మునీంద్ర వందితం దత్తేతి నామస్మరణేన నిత్యమ్ ॥15

(అథ పంచోపచారైః సంపూజ్య, ''ఓంద్రాం'' ఇతి అష్టోత్తరశతమ్ జపేత్)

**పంచోపచార పూజా :**

ఓం లం పృథివీ తత్త్వాత్మనే శ్రీ దత్తాత్రేయాయ నమః
గంధం పరికల్పయామి।
ఓం హం ఆకాశ తత్త్వాత్మనే శ్రీ దత్తాత్రేయాయ నమః
పుష్పం పరికల్పయామి ।
ఓం యం వాయుతత్త్వాత్మనే శ్రీ దత్తాత్రేయాయ నమః
ధూపం పరికల్పయామి ।
ఓం రం అగ్ని తత్త్వాత్మనే శ్రీ దత్తాత్రేయాయ నమః
దీపం పరికల్పయామి ।



ఓం వం అమృత తత్త్వాత్మనే శ్రీ దత్తాత్రేయాయ నమః
అమృత నైవేద్యం పరికల్పయామి ।

ఓం సం సర్వతత్త్వాత్మనే శ్రీ దత్తాత్రేయాయ నమః
తాంబూలాది సర్వోపచారాన్ పరికల్పయామి ।

(ఈ విధంగా చందన, పుష్ప, ధూప, దీప నైవేద్యాది పంచోపచారాలూ సమర్పించాక దత్తాత్రేయుని మూల బీజమంత్రం "ఓం ద్రాం" ను 108 సార్లు జపించాలి)
(తదనంతరం కవచాన్ని ఈవిధంగా పఠించాలి)

## కవచము:

ఓం దత్తాత్రేయః శిరః పాతు సహస్రాబ్జేషు సంస్థితః।
ఫాలం పాత్వాన సూయేయశ్చంద్ర మండలమధ్య గః॥ 1

కూర్చం మనోమయః పాతు హం క్షం ద్విదలపద్మభూః।
క్యోతిరూపో క్షిణీపాతు, పాతు శబ్దాత్మకః శ్రుతీ ॥ 2



నాసికాం పాతు గంధాత్మా ముఖం పాతు రసాత్మకః।
జిహ్వాం వేదాత్మకంః పాతు దంతోష్ఠౌ పాతు ధార్మికః॥ 3

కపోలా వత్రి భూః పాతు, పాత్వశేషం మమాత్మవిత్।
స్వరాత్మా షోడశారాబ్జ స్థితః స్వాత్మాఽవ తాద్ గలమ్॥ 4

స్కంధౌ చంద్రానుజః పాతు, భుజౌపాతు కృతాది భూః।
జత్రుణీ శత్రుజిత్ పాతు పాతు వక్షః స్థలం హరిః॥ 5

కాదిఠాంత ద్వాదశార పద్మగో మరుదాత్మకః।
యోగీశ్వరేశ్వరః పాతు హృదయం హృదయం స్థితః॥ 6

పార్శ్వే హరిః పార్శ్వ వర్తీ పాతు పార్శ్వ స్థితః స్మృతః।
హఠయోగాది యోగజ్ఞః కుక్షిం పాతు కృపానిధిః॥ 7

డకారాది ఫకారంత దశార సరసీ రుహే।
నాభిస్థలే వర్తమానో నాభిం వహ్న్యాత్మకోఽవతు॥ 8



వహ్ని తత్త్వ మయో యోగీ రక్షతాన్మణి పూరకం।
కటిం కటిస్థ బ్రహ్మాండ వాసుదేవాత్మకోఽవతు॥ 9

బకారాది లకారాంత షట్పత్రాంబుజ బోధకః।
జలతత్త్వమయో యోగీ స్వాధిష్ఠానం మమావతు॥ 10

సిద్ధాసన సమాసీన ఊరూసిద్ధేశ్వరోఽవతు।
వాదిసాంత చతుష్పత్ర సరోరుహ నిబోధకః॥ 11

మూలాధారం మహీరూపో రక్షతాద్ వీర్యనిగ్రహీ।
పృష్ఠంచ సర్వతః పాతు జానున్యస్త కరాంబుజః॥ 12

జంఘేపాత్వవ ధూతేంద్రః పాత్వంఘ్రీ తీర్థపావనః।
సర్వాంగం పాతు సర్వాత్మా రోమాణ్యవతు కేశవః॥ 13

చర్మ చర్మాంబరః పాతు, రక్తం భక్తి ప్రియోఽవతు।
మాంసం మాంసకరః పాతు, మజ్జాం మజ్జాత్మకోఽవతు॥14

అస్థీని స్థిరధీః పాయాన్మేధాం వేధాః ప్రపాలయేత్ ।
శుక్రం సుఖకరః పాతు, చిత్తం పాతు దృఢాకృతిః ॥ 15

మనోబుద్ధి మహంకారం హృషీకేశాత్మకోఽవతు ।
కర్మేంద్రియాణి పాత్వీశః పాతు జ్ఞానేంద్రియాణ్యజః ॥ 16

బంధూన్ బంధూత్తమః పాయాచ్ఛత్రుభ్యః పాతు శత్రుజిత్ ।
గృహారామధనక్షేత్ర పుత్రాదీన్ శంకరోఽవతు ॥ 17

భార్యాం ప్రకృతివిత్ పాతు, పశ్వాదీన్ పాతు శార్జ్గభృత్ ।
ప్రాణాన్ పాతు ప్రధానజ్ఞో, భక్ష్యాదీన్ పాతు భాస్కరః ॥ 18

సుఖం చంద్రాత్మకః పాతు, దుఃఖాత్ పాతు పురాంతకః ।
పశూన్ పశుపతిః పాతు, భూతిం భూతేశ్వరో మమ ॥ 19

ప్రాచ్యాం విషహరః పాతు, పాత్వాగ్నేయ్యాం మఖాత్మకః ।
యామ్యాం ధర్మాత్మకః పాతు, నైరృత్యాం సర్వవైరిహృత్ ॥ 20

వరాహః పాతు వారుణ్యాం, వాయవ్యాం ప్రాణదోఽవతు ।
కౌబేర్యాం ధనదః పాతు, పాత్వైశాన్యాం మహాగురుః ॥ 21



ఊర్ధ్వం పాతు మహాసిద్ధః పాత్వ ధస్తాజ్జటాధరః ।
రక్షాహీనంతు యత్ స్థానం రక్షత్వాది మునీశ్వరః ॥ 22

(మాలామంత్ర జపః । హృదయాది న్యాసః)

**కరన్యాసం:**

ఓం ద్రాం అంగుష్ఠాభ్యాంనమః
ఓం ద్రీం తర్జనీభ్యాం నమః
ఓం ద్రూం మధ్యమాభ్యాం నమః
ఓం ద్రైం అనామికాభ్యాం నమః
ఓం ద్రౌం కనిష్ఠికాభ్యాం నమః
ఓం ద్రః కరతల కర పృష్ఠాభ్యాం నమః

**హృదయాదిన్యాసం:**

ఓం ద్రాం హదయాయ నమః
ఓం ద్రీం శిరసే స్వాహా
ఓం ద్రూం శిఖాయై వషట్
ఓం ద్రైం కవచాయ హుం
ఓం ద్రౌం నేత్రత్రయాయ వౌషట్
ఓం ద్రః అస్త్రాయ ఫట్



ఈ విధంగా కవచాంతంలో కూడా ఇంతకు ముందు చేసినట్లుగానే మాలామంత్రజపం కరన్యాస హృదయాది అంగన్యాసాలు చేసుకోవాలి.

ఏతన్మే వజ్రకవచం యః పఠేత్ శృణుయాదపి ।
వజ్రకాయ శ్చిరంజీవీ దత్తాత్రేయోఽహ మబ్రువమ్ ॥

త్యాగీ భోగీ మహాయోగీ సుఖదుఃఖ వివర్జితః ।
సర్వత్ర సిద్ధ సంకల్పో జీవన్ముక్తోఽద్యవర్తతే ॥ 23-24

ఇత్యుక్త్వాంతర్దధే యోగీ దత్తాత్రేయో దిగంబరః ।
దలాదనోఽపి తజ్జప్త్వా జీవన్ముక్తః స వర్తతే ॥ 25

భిల్లో దూరశ్రవానామ తదానీం శ్రుతవానిదమ్ ।
సకృచ్ఛ్రవణ మాత్రేణ వజ్రాంగోఽభవ దప్యసౌ ॥ 26
ఇత్యేతద్ వజ్రకవచం దత్తాత్రేయస్య యోగినః ।
శ్రుత్వాశేషం శంభుము ఖాత్ పునర ప్యాహ పార్వతీ ॥ 27



## శ్రీ దత్తాత్రేయుని ధ్యానము

**ఈ విధముగా అనువదించబడినది. శ్లోకముల సంఖ్య సరి చూసుకొనవలెను.**

1. సంసారమను మహావృక్షమునకు మూలమైనట్టి వాడునూ, సచ్చిదానంద స్వరూపుడునూ, యోగీశ్వరులకు ఆనంద ప్రదాతయునైన చంద్రుడునూ, పరమాత్మ స్వస్వరూపుడునూ అయిన దత్తాత్రేయునికి నమస్కారము.
2. యోగి స్వరూపంలో ఒకసారి, భోగి వలె ఒకసారి, దిగంబరిగా ఒకప్పుడు, పిశాచం రూపంలో ఇంకొకప్పుడు, అటూ ఇటూ తిరుగుతుండే ఆదత్తాత్రేయ మహాముని భోగికి భోగములూ, యోగిగా మోక్షము ప్రసాదించుటలో సర్వ సమర్థుడు అయిన ఆ శ్రీమన్నారాయణుడే.
3. ఈ దత్తాత్రేయుడు ప్రతిదినమూ ప్రత్యూషవేళ కాశీలోని గంగానదిలో స్నానమాచరించును. పిదప కొల్హాపురంలో

మహాలక్ష్మి ఆలయంలో దేవీజపం చేస్తాడు. తరువాత మహురీపురం (నేటి మాహుర్ గఢ్) లో భిక్షాటనం చేస్తాడు. ఆ తరువాత సహ్యాద్రి పర్వతములలోని ఒక గుహలో దిగంబరుడై శయనిస్తాడు.

(కాశీలోని మణికర్ణికా ఘాట్ వద్ద కనిపించే దత్త పాదుకలు కొలిచిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుంది).

4. శ్రీ దత్తుని శరీరం ఇంద్రనీలమణి కాంతితో ప్రకాశిస్తూ భస్మం పులుముకోబడి ఉంటుంది. అందుచేత చంద్రకాంత మణిలా తెల్లగా కూడా మెరుస్తుంటుంది. గాలికి ఊగే జటలు తలపై ఎరుపు నలుపూ కలిసిన వైఢూర్యముల వలె ప్రకాశిస్తూ ఉంటాయి.

5. దత్తాత్రేయుని తెల్లని నయనములు వాత్సల్య స్ఫోరకములు. ఆయనక కనుపాపలు చక్కని నీలవర్ణంలో ఉంటాయి. ఆయన మోము చంద్రబింబమును బోలియుంటుంది. కనుబొమ్మలవరకు పాకిన ఆయన గడ్డం నీలి వర్ణంలో ఉంటుంది.



6. ఆయన నవ్వుల కాంతి పొగమంచు బిందులను మించి మెరుస్తుంటుంది. కంఠం యొక్క అందం శంఖాన్ని సిగ్గిలేలా చేస్తుంది. వెన్ను (మూపురం) మాంసంతో నిండి పుష్టిగా ఉంటుంది. ఆయన బాహువులు దీర్ఘంగా ఉంటాయి. ఆయన అరచేతులు లేత చిగురాకుల కంటే కోమలంగా ఉంటాయి.

7. దత్తాత్రేయుని ఛాతి విశాలముగా బలిష్టంగా ఉంటుంది. ఆయన నడుము లలితంగా, విశాలంగా ఉంటుంది. పిరుదులు కూడా విశాలంగా ఉంటాయి.

8. ఆయన తొడలు అరటి స్తంభములవలె ఉండుటయెగాక మోకాళ్ళ వరకు విస్తరించి ఉంటాయి. మోకాళ్ళూ పిక్కలూ మాంసంతో నిండి దృఢంగా ఉంటాయి. పైపాదములు తాబేలు యొక్క వీపు వలె ఉంటుంది. చీలమండలు గూఢముగా ఉంటాయి.

9. దత్తాత్రేయుని అరికాళ్ళు అరుణపద్మముల వలె ఎరుపురంగులో అతికోమలంగా ఉంటాయి. శరీరంపై



సదా మృగచర్మం వలువ వలె ధరిస్తుంటాడు. తన భక్తులు ఎప్పుడు ఎక్కడ మనస్ఫూర్తిగా స్మరిస్తే ఆయన తన యోగమహిమ చేత అప్పుడే అక్కడ ప్రత్యక్ష మవుతుంటాడు.

10. ఆయన ఎల్లప్పుడూ జ్ఞానోపదేశ నిరతుడై యుంటాడు. భక్తులను దుఃఖ విముక్తులను చేయుటకు ఆయన నిబద్ధ దీక్షితులు. ఆయన తరచుగా సిద్ధాసనంలో నిటారుగా కూర్చుని ఉంటాడు. ఆయన ప్రసన్న ముఖంతో ఎప్పుడూ చిరునవ్వు చిందిస్తుంటుంది.

11. దత్తాత్రేయస్వామి తన ఎడమ చేతితో వరద (రక్షించె) ముద్రతోను, కుడి చేతితో అభయ ముద్రతోనూ కనిపిస్తారు. ఒకానొకప్పుడు బాలునిగానో, పిచ్చి వారితోనో లేక పిశాచములతోనో వారి వలెనే వారి నడుమనే ఉండి మనకు కనిపిస్తారు.

12. ఆయన త్యాగి, భోగి, యోగి, మాయావిముక్తుడు, నిత్యానంద స్వరూపుడు, పరిపూర్ణజ్ఞానిగా ఉంటాడు.



ఒకేసారి వివిధరూపములలో దర్శనమీయగల సమర్థుడు. సర్వగామిత్వం (ఎక్కడికి కావాలంటే అక్కడకు క్షణంలో వెళ్ళగల శక్తి) గలవాడు. సర్వకామదుడు (అందరి కోరికలు తీర్చగల సమర్థుడు. ఆ స్వామి సర్వదాత (అందరికీ అన్నీ ఇవ్వగల సమర్థుడు).

13. దత్తాత్రేయుడు ఒంటినిండా భస్మం ధరించియుంటాడు. ఆయన దర్శనం చేతనే కాదు, స్మరించుట చేతనే (మనసారా) పాపములన్నీ నిర్మూలింప బడతాయి. భోగమూ మోక్షమూ రెంటినీ ప్రసాదించగల సమర్థుడు. ఆయన పరిపూర్ణమైన జీవన్ముక్తుడు అనడంలో ఏ మాత్రం సందేహంలేదు. (జీవించియుండగానే భవ బంధ విముక్తుడై గీతలో పరమాత్మ చెప్పినట్లు బ్రాహ్మణుని, ఛండాలుని, గోవునీ శునకాన్నీ ఒకే ఆత్మ భావంతో చూడగల రాగద్వేష రహితుణ్ణి జీవన్ముక్తుడు, అవధూత అని అంటారు.)

14. "ఎవరు ఈ విధముగా అనన్య భావంతో సర్వత్రా నన్నే దర్శిస్తూ, నన్నేధ్యానిస్తూ, ఈ వజ్రకవచాన్ని పఠిస్తారో వారు జీవన్ముక్తులై సదానాతోనే సంచరిస్తారు" అని శ్రీ దత్తాత్రేయ మహాముని, దలాదనమునితో తెలిపారు.

15. దిగంబరుడు, భస్మసుగంధమును దాల్చిన వాడు, చక్రాయుధము త్రిశూలము, డమరుకం, గద మొదలైన ఆయుధములను వరుసగా తన నాలుగు చేతులలో ధరించిన వాడు, పద్మాసనమున కూర్చుని యుండువాడు, యోగీశ్వరుడు, మునీంద్రులచే పూజింపబడు వాడు అయిన శ్రీ దత్తాత్రేయస్వామి నిత్యమూ నామజపంలో నిమగ్నమై యుంటాడు. ఈవిధముగా ధ్యానము అయిన తరువాత 108 సార్లు "ఓంద్రాం" అను బీజాక్షరములను జపించవలెను. తరువాత పంచోప చారపూజ గావింపవలెను.

**పంచోప చారపూజ :**

ఓం లం పృధ్వి....... అని మొదలుపెట్టి ఇట్లు మహన్యాసము అయిన పిదప కవచమును పఠించవలెను.



## కవచము

1. శ్రీ దత్తాత్రేయస్వామి తను సహస్రారకమలంలో ఉండి నా శిరస్సును రక్షించు గాక! అనసూయా దేవిపుత్రుడైన ఆ దత్తాత్రేయ భగవానుడు చంద్రమండలం మధ్య ప్రదేశమున యుండి నా ఫాల భాగమును కాపాడుగాక!

2. "హం", "క్షం" అనే బీజాక్షర రూపమున నున్న రెండు దళములున్న పద్మమువనుండు (ఆజ్ఞా చక్రమున స్థితుడై యున్న) మనోమయుడు అయిన దత్తాత్రేయ భగవానుడు కూర్చాన్ని (ముక్కు మరియు కనుబొమల మధ్య ప్రదేశం) రక్షించుగాక! జ్యోతిరూపుడైయున్న ఆ దత్త భగవానుడు నాకన్నులను, శబ్దాత్మకుడైన దత్తుడు నాకర్ణ ద్వయమును రక్షించుగాక!

3. నాయొక్క నాసికను గంధస్వరూపుడైన దత్తాత్రేయుడు కాపాడుగాక! మునివర్యుడైన ఆస్వామి నా జిహ్వను (నాలుకను) రసస్వరూపుడై రక్షించుగాక! ఆయన ధర్మ స్వరూపుడై నాయొక్క దంతములను, పెదవులను రక్షించుగాక !



4. అత్రిమహాముని సుపుత్రుడైన దత్తగురువు నా చెక్కిళ్ళను రక్షించుగాక! ఆ దత్తస్వామి నా ఆత్మరూపుడై నా శరీరాన్నంతటినీ కాపాడుగాక! విశుద్ధ చక్రస్థితుడై పదహారు దళముల పద్మమున ఉండు స్వరస్వరూపుడైన దత్తాత్రేయ స్వామి నిజాత్మ స్వరూపుడై నా కంఠ సీమను రక్షించుగాక!

5. చంద్రుని తమ్ముడైన దత్తాత్రేయుడు నా రెండు భుజములను కాపాడుగాక! సత్యయుగం ప్రారంభంలో జన్మించిన దత్తభగవానుడు నా భుజద్వయయును రక్షించుగాక! శత్రువులను ఓడించు దత్తాత్రేయుడు నా జత్రువులను (భుజము మెడ మధ్య వున్న ఎముకలను) సంరక్షించుగాక శ్రీహరి అవతారమైన దత్తుడు నా వక్షస్థలమును రక్షించుగాక!

6. 'అనాహత' చక్రస్థితుడై 'క' కారం నుండి 'ఠ' కారం వరకు గలపన్నెండు దళములున్న పద్మంలో యున్న శ్రీ దత్త భగవానుడు నా హృదయంలో నిండియున్న వాయు రూపుడై నా హృదయాన్ని రక్షించుగాక!



7. స్మర్తృగామిగా, పార్శ్వవర్తిగా ఉండే భగవత్స్వరూపుడైన దత్తాత్రేయుడునా పార్శ్వ భాగమును సంరక్షించు గాక! హఠయోగం మొదలైన అన్ని యోగవిద్యలనూ గ్రహించిన దయాళువు అయిన శ్రీదత్తాత్రేయుడు నా ఉదరమును కాపాడు గాక!

8. శ్రీదత్తాత్రేయుడు 'డ' కారమునుండి 'ఫ' కారం

&

9. వరకూ గల పదిదళములున్న పద్మస్థితుడునూ అగ్ని తత్త్వము కలవాడునూ నాభియందుండు మణిపూరక చక్రంలో స్థితుడై అగ్నిస్వరూపుడైన యోగి దత్తాత్రేయుడు మణిపూరచక్ర సహితంగా నా నాభిని రక్షించుగాక! తన నడుము బాగంలో బ్రహ్మాండమంతా కలిగిన దత్తుడు వాసుదేవ స్వరూపియై నా నడుమును రక్షించు గాక.

10. 'బ' కారం నుండి 'ల' కారం వరకు గల ఆరు దళముల పద్మమున ఆ దత్తాత్రేయుడు జలతత్వ రూపుడు. అట్టి ఆ భగవానుని నా స్వాధిష్ఠాన చక్రాన్ని రక్షించు గాక.

11. సిద్ధేశ్వరుడైన ఆ దత్తాత్రేయుడు సిద్ధాసనం &

12. వేసుకొని కూర్చున్న వాడై నా రెండు తొడలను రక్షించుగాక! 'వ' కారము నుండి 'స' కారము వరకు గల నాలుగు దళముల పద్మములో మహీరూపుడు అఖండ నిష్ఠగల బ్రహ్మచారి అయిన దత్తుని నామూలాధార చక్రాన్ని కాపాడుగాక!

మోకాళ్ళ మీదకు హస్తకమలములను ఉంచుకొని కూర్చున్న దత్తాత్రేయుడు నా వీపును అన్ని వైపులనుండి సంరక్షించుగాక!

13. అవధూతలలో సర్వోన్నతుడైన దత్తాత్రేయుడు నాయొక్క రెండు 'పిక్కల'ను రక్షించు గాక! తీర్థ పావనుడై తీర్థములనన్నింటినీ పునీతము చేయు ఆ మునిశ్రేష్ఠుడు నాపాదములకు కాపాడుగాక! సర్వాత్మకుడైన దత్తగురు మూర్తి నా సర్వాంగములను రక్షించుగాక! విచిత్రమైన కేశములుగల ఆ కేశవుడు నారోమములను కాపాడుగాక!



14. శ్రీ దత్తాత్రేయస్వామి మృగచర్మ ధారియై నా చర్మమును సంరక్షించుగాక! భక్త వత్సలుడైన దత్తుడు నా దేహంలోని రక్తమును రక్షించు గాక! మాంసమును పెంపొందింప చేయగల దత్తస్వామి నా మాంసమును వృద్ధి చేయుగాక! మజ్జా స్వరూపుడగు ఆమునివర్యుడు నాయొక్క మజ్జా ధాతువునకు రక్షయగుగాక!

15. శ్రీదత్తాత్రేయస్వామి స్థిర బుద్ధి గలవాడై నాఎముకలను, బ్రహ్మస్వరూపుడై నామేధస్సును, సంరక్షించుగాక! దత్తభగవానుడు సుఖప్రదాతయై నా శుక్రాన్ని (తేజస్సు అని భావం), దృఢ వజ్రకాయుడు దత్తప్రభువు నా చిత్తమును రక్షించు గాక!

16. హృషీకములకు (ఇంద్రియములకు) ప్రభువైన దత్తాత్రేయస్వామి నామనస్సును, బుద్ధినీ, అహంకారాన్నీ రక్షించుగాక! ఈశ్వరుడైన ఆ స్వామి నా కర్మేంద్రియములను కాపాడు గాక! శ్రీ దత్తాత్రేయుడు ఆజన్మ భగవానుడై నాజ్ఞానేంద్రియులను సంరక్షించుగాక!



17. బంధుజనులలో సర్వశ్రేష్ఠుడైన దత్త స్వామి నాయొక్క బంధుకోటిని రక్షించుగాక! శత్రు విజేతయైన దత్తాత్రేయుడు నన్ను నా శత్రువుల నుండి కాపాడు గాక! శంకర భగవానుని అవతారమైన దత్త ప్రభువు నా గృహమును, క్షేత్రములను, తోటలను, ధన సంపత్తినీ, పుత్రాదులను సంరక్షించుగాక!

18. ప్రకృతి తత్వమును బాగుగా నెరిగిన దత్తాత్రేయుడు నాభార్యను, శార్ఙపాణి విష్ణు దేవుని అవతారమైన ఆ దత్త భగవానుడు నాయొక్క పశు సంపదను సంరక్షించుగాక! ప్రధానమైన తత్త్వ రహస్యముల నెరిగిన ఆ యోగీశ్వరుడు నా ప్రాణములను, సూర్యసదృశుడైన దత్త భగవానుడు నా భోజన పదార్థములను చెడు దృష్టి నుంచి విష కలుషితముల నుంచి కాపాడు గాక!

19. చంద్రాత్మకుడైన దత్తాత్రేయుడు నాయొక్క సుఖములను రక్షించుగాక! త్రిపురాంతకుడైన మహేశ్వరుని స్వరూపుడైన దత్తమునీంద్రుడు నాదుఃఖములన్నింటిని దీర్చి నన్ను కాపాడు గాక! పశుపతి శంకరుని



అవతారమైన దత్తుడు నా పశువులను, భూతనాధుడైన ఆస్వామి నా ఐశ్వర్యములను, యోగ సిద్ధులను సంరక్షించు గాక!

20. విషాన్ని హరింపచేసి విషాన్ని సేవించిన శివరూపి దత్తాత్రేయుడు తూర్పు దిక్కుననూ, ఆ యజ్ఞస్వరూపుడు ఆగ్నేయదిక్కుననూ నన్నురక్షించు గాక! ధర్మాత్ముడైన దత్తుడు దక్షిణ దిక్కుననూ, సర్వ వైరిహృత్తుడై శత్రునివారకుడైన దత్తస్వామి నైరృతిమూల యందు నన్ను సంరక్షించుగాక!

21. వరాహరూపంలో సంచరించే దత్త ప్రభువు నన్ను పడమటి దిక్కున రక్షించుగాక! నాసికామార్గం గుండా ప్రాణ వాయువును పంపి ప్రాణములనిచ్చి రక్షించు దత్తాత్రేయుడు వాయువ్య దిశలో నన్ను కాపాడు గాక! ధనదుడు కుబేరుని రూపంలో దత్తాత్రేయస్వామి ఉత్తర దిక్కున నన్ను రక్షించుగాక! జగద్గురువు శివుని రూపుడైన దత్తుడు ఈశాన్య దిక్కున నన్నుకాపాడు గాక!

22. మహా సిద్ధ స్వరూపుడైన దత్తాత్రేయుడు నా ఊర్ధ్వ దిక్కును, జడలను దరించు దత్తయోగీశ్వరుడు అధోదిశయందునూ నన్ను సంరక్షించు గాక! ఆది మునీంద్రుడైన శ్రీదత్తాత్రేయస్వామి రక్షలేని ఏదిక్కు నుంచి అయినా నన్ను పరిపాలించి సంరక్షించుగాక!

## మాల మంత్రజపము :

**కరన్యాసం :**

ఓం ద్రాం అంగుష్ఠాభ్యాంనమః...........
ఓం ద్రాం అంగుష్ఠాభ్యాంనమః...........

**హృదయన్యాసం :**

ఓంద్రాం హృదయాయ నమః...........
ఓంద్రాం హృదయాయ నమః...........

ఈ విధముగా కవచము అయిపోయిన తరువాత ఇంతకు మునుపు చేసినట్లుగానే మాలా మంత్రజపం, కరన్యాసం, అంగన్యాసం చేసుకోవాలి.



ఆ తరువాత....

23. శ్రీ దత్తాత్రేయస్వామి యొక్క ఈ వజ్రకవచాన్ని ఎవడు పరిపూర్ణ భక్తి నిష్ఠలతో పఠిస్తాడో ఆతడు వజ్రకాయుడై సంపూర్ణ ఆరోగ్యంతో దీర్ఘాయుర్దాయం కలవాడై జీవిస్తాడు.

24. దత్తాత్రేయుణ్ణి అయిన నేను స్వయంగా చెబుతున్న మాటలివి. అంతేగాక అట్లుచేసిన వాడు నాతో సమానమైన త్యాగి, భోగి మరియూ యోగి అవుతాడు. దుఃఖాతీతుడవుతాడు. అతని సంకల్పాలు సర్వదా, సర్వత్రా సిద్ధిస్తాయి. అటువంటివాడే సిద్ధ సంకల్పుడు, ఆతడు జీవన్ముక్తుడు, అని చెప్పాడు స్వామి.

25. ఈ విధంగా పలికిన అవధూతాగ్రణి దత్తాత్రేయుడు అంతర్ధానమయ్యాడు. అంత దలాదనమహాముని కూడా ఈ వజ్ర కవచాన్ని జపించి దత్త గురుదేవుని వలెనే జీవన్ముక్తుడై ఇప్పటికీ ఉన్నాడు.



26. అదే సమయంలో దూరశ్రవుడనే, కోయవాడు ఈస్తోత్రాన్ని దూరం నుంచే విన్నాడు. ఆవిధంగా ఒక్క పర్యాయం వినుట చేతనే అతిన శరీరం "వజ్రకాయం" అయింది.

**ముక్తాయింపు**

27. ఈ విధముగా దత్తాత్రేయ యోగీశ్వరుని వజ్రకవచమంతా శంకరుని వలన విన్న పార్వతీదేవి ఆయనను తిరిగి ఇలాప్రశ్నించింది. తమరు దయా సముద్రులై సవివరంగా నాకు ఈ దత్త వజ్రకవచము గురించి చెప్పితిరి. ఇప్పుడు నాకు ఈ జపం చేయుటకు యోగ్యులెవరు? దీనిని ఎక్కడ ఏ విధంగా ఎప్పుడు జపించాలి? ఆసమాచారం తెలిపి నన్ను ధన్యురాలిని చేయండి అన్నది. దానికి శంకరుడిలా అన్నాడు. పార్వతీ దేవి! నీ సందేహాలకు సమాధానం వినుము. ఈ స్తోత్ర పారాయణ చేతనే దర్మార్థకామ మోక్షములు సిద్ధిస్తాయి. రథ, గజ, తురగ వాహనయోగ్యత కలుగుతుంది. సకలైశ్వర్యములు ప్రాప్తిస్తాయి. పుత్ర, కళత్ర, మిత్ర



సౌఖ్యమే గాక భగవదానందమైన పరతత్త్వం అనగా బ్రహ్మానందం సిద్ధిస్తుంది. ఇది వేద, జ్ఞాన విజ్ఞాన నిధి. సంగీతశాస్త్రము, అలంకారశాస్త్రము, కావ్య నిర్మాణ శక్తి ఉత్తమ కవిత్వజ్ఞానం కలుగుతాయి. బుద్ధి, ధారణ పెంపొందుతాయి.

సమస్త దుఃఖములను ఈ కవచపారాయణ హరింప చేస్తుంది. కామక్రోధాది అరిషడ్వర్గములు క్రమముగా అంతరించి, బాహ్యాంతర శత్రువుల పీడ సమసిపోతుంది. కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి.

ఈ కవచమును వేలుమార్లు పఠించిన ఎనిమిది రకములైన మహారోగములు నశిస్తాయి. పదమూడు విధములైన జ్వరములు, తొంభై ఆరు రకములైన నేత్రరోగములు, ఇరవై రకములైన మేహ రోగములు, పద్దెనిమిది రకముల కుష్ఠు రోగములు, ఎనిమిది విధములైన శూలరోగములు, ఎనభైరకముల వాతములు, నలభై పైత్యరోగములు, ఇరవై రకముల శ్లేష్మ సంబంధ

రోగములు నశించిపోతాయి. క్షయరోగం నివారించ బడుతుంది. చాతుర్థిక జ్వరాలు, మంత్ర, తంత్ర, యంత్రముల వల్ల వచ్చు జ్వరములు నివారింప బడతాయి. కుయోగాదులు కల్పతంత్రం వల్ల వచ్చే జ్వరాలు నశించి పీడలు తొలిగిపోతాయి.

ఇవే కాక భూత, ప్రేత, రాక్షస, కూష్మాండ ఆదిగా గల గ్రహాలవల్ల కలిగే ప్రకోపాలు (మనం ఈ కాలంలో పిచ్చి పుట్టింది అనుకుంటుంటాం), గ్రహచారం కొద్దీ ప్రాప్తించే విపత్తులు, అనేక అంటురోగాలు, విభిన్న కాలంలో విభిన్న దేశస్థుల నుండి సంక్రమించే శీతజ్వరాలు, ఆధ్యాత్మిక ఆధి దైవిక ఆధి భౌతిక తాపములు అన్నీ హరింప బడతాయి.

ఈ కవచం వేయి మార్లు పఠించిన నవగ్రహాలదుష్ట చలనం వల్ల కలిగే రోగములు, దుఃఖములు నిస్సందేహంగా తొలిగిపోతాయి.

దీనిని పదివేల మార్లు పఠించిన నిస్సంతులు పుత్రప్రాప్తి నొందెదరు. ఇరవై వేల సార్లు పఠించిన అకాల మృత్యువు తొలగిపోవును.



ముప్పది వేలసార్లు ఈ కవచము పఠించిన ఆకాశగమన శక్తి సిద్ధించును.

లక్షసార్లు పారాయణ చేసినవారికి సర్వ వాంఛలు కార్యములు సిద్ధిస్తాయి. విషవృక్షం క్రింద దక్షిణముఖంగా కూర్చుని ఈ వజ్రకవచమును ఒక నెల పాటు జపించిన వారికి వారి శత్రువులు వికలాంగులై వారిని పీడించరు.

ఔదుంబావృక్షము క్రింద (మేడిచెట్టుక్రింద) జపించిన ధన ధాన్య సమృద్ధియు, బిల్వవృక్షం (మారేడు చెట్టు) క్రింద పఠించిన లక్ష్మీప్రాప్తియు, తింత్రిణీవృక్షం (చింతచెట్టు) క్రిందపఠించిన ఉపద్రవాలనుంచి శాంతియు లభింపచేస్తుంది ఈ వజ్రకవచ పారాయణం అశ్వత్థవృక్షం (రావి చెట్టు) క్రింద పఠిస్తే తేజస్సు, ఓజస్సూ కలుగుతాయి. కొత్త మామిడి చెట్టు క్రింద పఠించిన వారికి వివాహం జరుగుతుంది. తులసి చెట్టు క్రింద పఠించిన వారికి జ్ఞానప్రాప్తి కలుగుతుంది.



గర్భగుడిలో నిష్ఠతో కూర్చుని ఈకవచాన్ని పఠిస్తే పుత్ర సంతానం కలుగుతుంది. ధనార్థులు పుణ్యక్షేత్రాలలోను, పశు సమృద్ధికోరు వారు గోశాలలోను కూర్చుని దీనిని పఠించిన ఏ కోరికైనా తత్కాల సిద్ధి పొందుతుంది.

నదులలోను చెరువులలోను బొడ్డులోతు నీటిలో నిలిచి సూర్య సందర్శన చేస్తూ వేయి పర్యాయములు పఠించిన క్షత్రియులు యుద్ధాలలోను, శాస్త్రవాదనలో పండితులు, వివాదములలో సర్వులునూ జయించెదరు.

కంఠంలోతు నీళ్ళల్లో నిలబడి రాత్రివేళ దీనిని పఠించిన వారికి అపస్మారం, కుష్ఠు వంటి వ్యాధులు తిరో ముఖంపడతాయి.

ఉపద్రవాలు (భూకంపం వంటివి), దుర్భిక్షం వంటి ఆపదలు, మహామారి వంటి వ్యాధులు ఈ కవచపఠనం వల్ల ఉపశమిస్తాయి. ఆ విధంగా పరమేశ్వరుడు పార్వతీదేవికి బోధించాడు. ఈ సంగతి వ్యాసమహాముని తన శిష్యులకెరింగించాడు.



ఈ విషయాన్ని మొట్టమొదట అత్రి కుమారుడైన దత్తాత్రేయుడు దలాదన మునికెరింగించాడు. తదుపరి పరమేశ్వరుడు పార్వతీదేవికి తెలిపాడు. ఈ వజ్రకవచాన్ని పఠించిన వాడు దీర్ఘాయుష్మంతుడై యోగి శ్రేష్టుడైన దత్తాత్రేయుని వలె సంచరిస్తుంటాడు.

ఈ విధముగా రుద్రయామళాంతర్గతంగా మంత్ర శాస్త్ర రూపమైన హిమవత్ఖండంలోని ఉమామహేశ్వర సంవాదరూపములో ఉన్న శ్రీదత్తాత్రేయ వజ్ర కవచ స్తోత్రము సర్వము సంపూర్ణము.

శ్రీ దత్తాత్రేయ పరబ్రహ్మణే నమః

శ్రీ దత్తాత్రేయ పరబ్రహ్మార్పణ మస్తు :

## శ్రీ దత్తాత్రేయుని అవతారం

ఒక కల్పాంతమున ప్రళయం సంభవించి భూమి జలార్ణవమైపోయింది. కొంతకాలమునకు యోగనిద్రలో వున్న భగవానుని నాభికమలం నుంచి బ్రహ్మ ఆవిర్భవించాడు. సృష్టి నారంభించమని భగవానునిచే పురమాయించబడి బ్రహ్మ సనకాది ఋషులను, సప్తఋషులను మరీచి మొదలగు ప్రజాపతులను సృష్టించాడు. తరువాత శతరూప మనువులను సృష్టించాడు. వారి కుమార్తె దేవహూతి. ఆమె కర్దమ ప్రజాపతి భార్య. వారి కుమార్తెలలో అనసూయాదేవి, అత్రి మహర్షిని పరిణయమాడింది. ఆమె గొప్పపతివ్రత. ఆమె నడిచేటప్పుడు శిలలు ఆమె కాలిని బాధించక దూదివలె మెత్తగా మారుతాయట. భూమి ఏమాత్రం గుంటలు లేక చదునుగా మారుతుందట, ఆమెని బాధించ కూడదని.

తపింప చేసే సూర్యుడు తన ఎండ ఆమెపై చల్లగా పడేట్లు చేస్తాడట.



ఆమె గొప్పతనం నారదుని ద్వారా విన్న త్రిమూర్తుల భార్యలైన వాణి లక్ష్మి, పార్వతులకు ఒకింత ఈర్ష్య కలిగిందట. వారు బ్రహ్మ విష్ణు మహేశ్వరులను ఆమె పాతివ్రత్యం భగ్నం చేసి నారదుని ఎదుట తమ మాట నెగ్గునట్లు చేయమని అర్థించారు. లోక మాతలనే మాయ ఆవహించి పంతంతో కూడిన అర్థింపు పర్యవసానంగా త్రిమూర్తులు మునికుమారుల రూపంలో ఆమె వద్దకు వెళ్ళారు. భోజనం కావాలన్నారు.

తపోదీక్షలో తన భర్తవున్నా బ్రాహ్మణులను అభోజనంతో పంపలేక ఆమె తన భర్తని మనసులో ధ్యాన మార్గాన అభ్యర్థించి వారిని భోజనానికి ఆహ్వానించింది.

తమకు అత్రి ఇంటి పదార్థాలు వలదని తమకిష్టమైన గుగ్గిళ్ళను వండిపెట్టాలని అన్నారు. తీరా చూస్తే అవి ఇనుప గుగ్గిళ్ళు. ముందు విస్తుబోయిన ఆమె తన భర్త తనకిచ్చిన దివ్య శక్తి వల్ల వారు త్రిమూర్తులని గ్రహించి ఆ గుగ్గిళ్ళు వండిపెట్టడానికి అంగీకరించింది.



వారిలో నల్లగా వున్న ఒక అందగాడు ఇంకొక నియమం వుంది, మేము నిష్ఠగలవారము. మడిగా మాకు భోజనం వడ్డించాల్సి ఉంటుంది నీవు సవస్త్రయై మాకు భోజనం వడ్డించరాదు, అన్నాడు. ఒక్కక్షణం నివ్వెరపోయిన ఆసాధ్వి తన భర్తను మనసులో ధ్యానించింది. ఆయననుంచి సాధ్వీ! నీవు వారికి అమ్మవు. అమ్మవలె వారి ఆకలి తీర్చు అని సమాధానం వచ్చింది. ఇనుప గుగుళ్ళు మెత్తగా ఉడికాయి కాని తినడానికి వారివల్ల కాదు, ఎందుకంటే ఆమె నా పాపల సంగతి నేను చూసుకుంటాను అనుకున్నది. త్రిమూర్తులూ ముగ్గురు పొత్తిళ్ళ పాపాయి లైపోయారు. పరబ్రహ్మ నిర్వాహకమా అన్నట్లు వారిని చూడగానే ఆసాధ్వికి చనుబాలు చేపాయి. వారికి కడుపు నిండా పాలుపట్టింది. మూడు ఊయలల్లో వారినుంచి జోలపాడింది.

ఇంతలో అత్రి నారదులతో సహా ముగురమ్మలు వాణి లక్ష్మి, పార్వతులక్కడకు చేరి సృష్టి చక్రాన్ని ఆగి పోకుండా జగత్తులను కాపాడి తమపతులను తమకిమ్మని వేడుకున్నారు.



అత్రి నారదుల అనునయం మేరకు ఆమె త్రిమూర్తులను తిరిగి ప్రసాదించింది. దేవతలంతా ఆమెను స్తుతించారు.

త్రిమూర్తుల వరప్రసాదమున ఆమెకు ముగ్గురు సంతానం కలిగారు. బ్రహ్మవరం వల్ల చంద్రుడు విష్ణువు వల్ల దత్తాత్రేయుడు, శంకరుని వల్ల దూర్వాసుడూ జన్మించారు. వారిని ఆత్రేయులని అంటారు. చంద్రుడు అమృతం వంటి కాంతులను వెదజిమ్మి సశ్యరక్షణ ఓషధుల రక్షణ చేసి జీవ కోటిని వర్ధిల్ల చేస్తాడు. దత్తాత్రేయుడు దివ్యజ్ఞాన అభీష్ట ప్రదాత. దుర్వాసుడు ముక్కోపి. దివ్య శాపానుగ్రహ ఆగ్రహోదగ్రుడు. వారు పుట్టగానే పెద్దవారై పోయారు. అయితే చంద్రుడు దుర్వాసుడు తమకి తపస్సు చేసుకునేందు అనుమతినిమ్మని తల్లిదండ్రులని అభ్యర్థించి తమ ఇద్దరి అంశలూ దత్తాత్రేయునిలో ప్రవేశపెట్టి వానికి సృష్ట్యంతక శక్తిప్రసాదించి వెడలిపోయారు.

ఆరు చేతులతో, మూడు శిరస్సులతో శంఖ చక్ర త్రిశూల డమరుకములే కాక కమండలం జపమాలలు గల ఆరు చేతుల

దత్తాత్రేయ స్వామి వెలశాడు. గోవునూ, శునకాన్నీ సమానంగా చూడగల ఆయోగీశ్వరుడు దివ్య వరప్రసాద శక్తిమంతుడు. దివ్యజ్ఞాన ప్రదాత, యోగీశ్వరుడు, అష్టసిద్ధులూ గలవాడు, సత్య స్వరూపుడు, సదాచారుడు, సత్య ధర్మపరాయణుడూ, అపరోక్ష జ్ఞానాను భవము కలవాడు, సర్వకామదుడు.

ఆయన స్మర్తగామి అనగా భక్తితో తన నెవరు ఎక్కడ తలుచుకుంటే అక్కడ తక్షణం ప్రత్యక్షం కాగల శక్తియుతుడు. విష్ణ్వంశం గలవాడగుటచే ఆయన సర్వవ్యాపి, ఎక్కడనైనా ఉండగల సమర్థుడు. మత్స్య, కూర్మ అవతారాల్లో వేదోద్ధరణ, దేవతలకి దైవత్వం ప్రసాదించాడు. కృతయుగంలో దివ్య వరప్రసాదితులై సృష్టినే శాసించిన హిరణ్యాక్ష, హిరణ్యక శిపులను వరహ, నరసింహావతారాలలో నిర్జించాడు. బలిని వామనుడై పాతాళానికి అణగద్రొక్కాడు.

రాక్షసులంతా తిరిగి లోకంలో దుష్టరాజులై జన్మిస్తే, పరశురాముడై నిర్జించాడు, మంచివారికి దివ్యాస్త్రాలు ప్రసాదించాడు. శ్రీరామచంద్రుడై లక్షల సంఖ్యలో రాక్షసుల్ని



తుదముట్టించి రావణ కుంభకర్ణులను చంపి ధర్మ సంరక్షణ చేశాడు శ్రీకృష్ణుడై ఆ రాక్షసులే దుర్మార్గులైన రాజులుగా భూమిపై జన్మిస్తే తిరిగి నిర్జించాడు.

ఇలా ఎన్ని సార్లు చేసినా లాభం లేదని కలియుగంలో ఆదుర్మార్గులే తిరిగి వేర్వేరు రూపాలలో వేర్వేరు చోట్ల ఉద్భవిస్తుంటే ఈ సారి జ్ఞాన బోధలతో వారిని మార్చి శాశ్వత పరిష్కారం చేయాలని దత్తాత్రేయుని అవతారం ఎత్తాడు.

ఆయన మనముందే ఒక పిచ్చివాడిలా తిరుగుతుంటే మనం గుర్తించ లేక ఈసడించుకుంటాం. అట్లు చేయక ఆయనని గుర్తించి ఆయన శరణు పొందితే దివ్యాభీష్టములే గాక జ్ఞానం కూడా ప్రసాదిస్తాడు.

అయితే ఆయన్ని గుర్తించటం కర్మపరిపక్వం కాని సామాన్య మానవుల వల్ల అయ్యేపనికాదు. మరి దారి ఏది?

మానవవాళిమీద దయకలిగి ఆస్వామి ఎన్నో అవతారాలు ధరించి ఒక్కొక్కప్పుడు దేశాటనంచేసి, ఒక్కొక్కప్పుడు ఏదో ఒక క్షేత్రంలో స్థిరనివాసం చేసి రకరకాలుగా తన అవతారాల్లో



మహిమలుచూపి వ్యాధులను పీడలను, ఆఖరికి మృత్యువును కూడా తప్పించి ఎంతో మందికి ఆఅవతారంలో తనపై నమ్మకం కలిగించి జ్ఞాన ప్రభోధనచే, సన్మార్గంలో నడిపాడు.

లేకపోతే ప్రపంచంలో నేడు ఉన్న పాపాత్ములు వేయిరెట్లు పెరిగే వారంటే ఏమాత్రం ఆశ్చర్యంలేదు.

ఆ గురుమూర్తులు ఏమతం బోధించినా, ఏ భాషమాట్లాడినా ఏప్రదేశంలో నెలకొనినా, ప్రజలు మంత్రముగ్ధులై వారి బోధనలు విని సన్మార్గులైనారు. ఆ గురుపరంపర అనంతంగా అలా సాగిపోతూనే వున్నది, ఇంకో భవిష్యత్తులో సాగుతూనే ఉంటుంది.

గురువు ఒక 'ట్రాన్స్మిటర్' వంటివాడు జ్ఞానం విస్తరింప చేస్తాడు. సరియైన శిష్యుడు 'ట్యూన్ ' చేసిన 'రిసీవర్' వంటివాడు. జ్ఞాన బోధని అందుకోగలడు, బాగుపడగలడు. ఈ 'ట్రాన్స్మిటర్' గాని 'రిసీవర్' గాని పని చేయాలంటే 'పవర్సప్లై' ఇవ్వాల్సింది మాత్రం ఆ పరాత్పరుడే, సందేహం లేదు. భగవత్ కృపలేక ఎంతమంది ఏవిధంగా మంచి బోధించినా అది మన తలకెక్కదు.



శ్రీదత్తాత్రేయస్వామి 'పిఠాపురం'లో శ్రీశ్రీపాదవల్లభునిగా క్రీ॥శ॥ 1330లో వెలసి జ్ఞానబోధ చేశారు. గాణ్గాపురంలో శ్రీనృసింహ సరస్వతి స్వామిగా క్రీశ॥ 1376లో వెలసి దివ్యమహిమ చూపారు. కళ్యాణ్ మహారాష్ట్రలో శ్రీమాణిక్య ప్రభుగా క్రీ॥శ॥ 1817లో వెలిశారు. దివ్యబోధలు చేశారు, మహిమలు చూపారు. అక్కల్ కోటలో అక్కల్ కోట మహారాజ్లా క్రీ॥శ॥ 1836లో వెలిశారు. దివ్యమహిమలు చూపారు. షిర్డిలో 1918 దాకా సాయిబాబాగా ప్రజల్ని పావనులను చేశారు. వీరంతా దత్తాత్రేయుని రూపాంతరాలే. ప్రస్తుతం మైసూరు దత్తపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానందస్వామి దత్తాత్రేయుని అంశగల గురుదేవులని భక్తుల విశ్వాసం.

మనం వీరి కాలంలో జీవించడం మన అదృష్టం.

## చివరిగా ఒక మాట

నిష్ఠతో జపం ద్వారా భగవదారాధన చేయుటకు ఇష్టపడే వారికోసం నేను సేకరించి తాత్పర్యంతో విపులీకరించి ఈ శ్రీదత్తాత్రేయ వజ్రకవచము మీకందించటం, ఆదత్తప్రభువు కరుణామయ దృష్టి నాపై ప్రసరించటం వల్లనే సాధ్యమయింది. దీనిని యథావిధిని పఠించి సకల సన్మంగళములను ఇబ్బడి ముబ్బడిగా పొందుతారని తద్వారా సుఖశాంతులతో వర్థిల్లుతారని ఆశిస్తాను.

సర్వలోకములకూ శుభమగుగాక!



## శ్రీ దత్త స్తవం

**శ్రీ గణేశాయ నమః శ్రీ సరస్వత్యై నమః**

**శ్రీ పాద వల్లభ గురుమూర్తయే నమః**

**శ్రీ గురు దత్తాత్రేయాయ నమః**

దత్తాత్రేయం మహాత్మానం వరదం భక్తవత్సలం ।
ప్రపన్నార్తి హరం వందే స్మర్తృగామీ సనోవతు ॥ 1

దీనబంధుం కీపాసింధుం సర్వకారణ కారణం ।
సర్వ రక్షాకరం వందే స్మర్తృగామీ సనోవతు ॥ 2

శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణం ।
నారాయణం విభుం వందే స్మర్తృగామీ సనోవతు ॥ 3

సర్వానర్థ హరం దేవం సర్వమంగళ మంగళం ।
సర్వ క్లేశ హరం వందే స్మర్తృగామీ సనోవతు ॥ 4



బ్రహ్మణ్యం ధర్మతత్వజ్ఞం భక్త కీర్తి వివర్ధనం ।
భక్తాభీష్ట ప్రదం వందే స్మర్తృగామీ సనోవతు ॥ 5

శోషణం పాప పంకస్య దీపనం జ్ఞానతేజసః ।
తాప ప్రశమనం వందే స్మర్తృగామీ సనోవతు ॥ 6

సర్వరోగ ప్రశమనం సర్వపీడా నివారణం ।
విపదుద్ధరణం వందే స్మర్తృగామీ సనోవతు ॥ 7

జన్మ సంసార బంధఘ్నం స్వరూపానంద దాయకం ।
నిశ్శ్రేయస పదం వందే స్మర్తృగామీ సనోవతు ॥ 8

జయలాభ యశః కామ దాతు ర్దత్తస్య యస్తవం ।
భోగమోక్ష ప్రదస్యేమం ప్రపఠేత్ సకృతీ భవేత్ ॥ 9



## సద్గురు స్తవము

**శ్రీ గణేశాయ నమః శ్రీ సరస్వత్యై నమః శ్రీ పాదవల్లభ నరసింహ సరస్వతి శ్రీ గురుదత్తాత్రేయాయ నమః**

సిద్ధి బుద్ధి మహాయోగ వరణీయో గణాధిపః ।
యస్స్వయం సచ్చిదానందం సద్గురుం తం నమామ్యహమ్॥ 1

యస్య దత్తాత్రేయ భావో భక్తానా మాత్మ దానతః ।
సూచ్యతే సచ్చిదానందం సద్గురుం తం నమామ్యహమ్ ॥ 2

యోగా జ్యోతి స్సముద్దీప్తం జయలక్ష్మీ నృసింహయో ।
అద్వయం సచ్చిదానందం సద్గురుం తం నమామ్యహమ్ ॥3

యోగవిద్యా చిత్రభానుం చిత్రభాను శరద్భవం ।
జ్ఞానదం సచ్చిదానందం సద్గురుం తం నమామ్యహమ్ ॥ 4

గణేశ హెూమే ర్కదినే నిత్యం శ్రీ చక్రపూజనే ।
దీక్షితం సచ్చిదానందం సద్గురుం తం నమామ్యహమ్॥ 5

అగస్త్యముని సంక్రాంత నానావైద్య దురంధరమ్ ।
భవఘ్నం సచ్చిదానందం సద్గురుం తం నమామ్యహమ్॥ 6

వాద్యోదంచ ద్దివ్యనామ సంకీర్తన కళానిధిం ।
నాదాబ్ధిం సచ్చిదానందం సద్గురుం తం నమామ్యహమ్॥ 7

దత్త పీఠాధిపం ధర్మ రక్షణోపాయ బంధురం ।
సత్కవిం సచ్చిదానందం సద్గురుం తం నమామ్యహమ్॥ 8

విధూత భక్త సమ్మోహ మవధూతం జగద్గురుం ।
స్వాశ్రయం సచ్చిదానందం సద్గురుం తం నమామ్యహమ్॥9

సాధుత్వం భక్తి మైశ్వర్యం దానం యోగ మరోగతాం ।
సన్మతిం జ్ఞాన మానందం సద్గురుం స్తవతో లభేత్ ॥ 10



## అష్ట లక్ష్మీస్తుతి

రథమధ్యా మశ్వపూర్వాం గజనాద ప్రబోధినీం ।
సామ్రాజ్యదాయినీం దేవీం గజలక్ష్మీం నమామ్యహమ్॥1

ధనమగ్నిర్ధనం వాయుః ధనం భూతాని పంచ చ।
ప్రభూతైశ్వర్య సంధాత్రీ ధనలక్ష్మీం నమామ్యహమ్ ॥ 2

పృథ్వీగర్భ సముద్భిన్న నానావ్రీహి స్వరూపిణీం ।
పశు సంపత్స్వ రూపాంచ ధాన్యలక్ష్మీం నమామ్యహమ్॥ 3

న మాత్సర్యం న చ క్రోధో న భీతి ర్న చ భేదధీః॥
యద్భక్తానాం వినీతానాం ధైర్యలక్ష్మీం నమామ్యహమ్॥4

పుత్ర పౌత్ర స్వరూపేణ పశు భృత్యాత్మనా స్వయం ।
స్తంభవస్తీంచ సంతాన లక్ష్మీం దేవీం నమామ్యహమ్॥ 5



నానా విజ్ఞాన సంధాత్రీం బుద్ధి శుద్ధి పదాయినీం ।
అమృతత్త్వ ప్రదాత్రీం చ విద్యాలక్ష్మీం నమామ్యహమ్॥6

నిత్యసౌభాగ్య సౌశీల్యం వరలక్ష్మీ దదాతి యా।
ప్రసన్నాం స్త్రైణ సులభాం ఆదిలక్ష్మీం నమామ్యహమ్॥7

సర్వశక్తి స్వరూపాం చ సర్వసిద్ధి ప్రదాయినీం ।
సర్వేశ్వరీం శ్రీ విజయలక్ష్మీం దేవీం నమామ్యహమ్॥ 8

అష్టలక్ష్మీ సమాహార స్వరూపాం తాం హరిప్రియాం ।
మోక్షలక్ష్మీం మహాలక్ష్మీం సర్వ లక్ష్మీం నమామ్యహమ్॥9

దారిద్ర్య దుఃఖహరణం సంవృద్ధి రపి సంపదాం ।
సచ్చిదానంద పూర్ణత్వం అష్టలక్ష్మీ స్తుతేర్భవేత్ ॥ 10



